మెనూ ప్రకారం భోజనం అందించాలి

- అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

చేర్యాల కేజీబీవీలో కూరలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

వైద్యసేవలపై రోగులను అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

చేర్యాల, మార్చి 19: ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, కురుమవాడలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ దవాఖానను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేజీబీవీలో టెన్త్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు పదోతరగతి ఎంతో కీలకమని, ఇష్టంతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. వసతి గదులు, కిచెన్, మెనూ చార్టు పరిశీలించారు. ఏం వండారో చూసి మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రభుత్వ దవాఖానను సందర్శించి వార్డుల్లో ఉన్న రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలపై ఆరా తీశారు.వైద్యులతో మాట్లాడి రోజువారీగా వస్తున్న ఓపీ, అందుబాటులో ఉన్న మందులు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి వసతులు పరిశీలించి కేంద్రం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్, ఎంపీడీవో మహమూద్‌అలీ, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, ఎంఈవో కిషయ్య, డాక్టర్ దేవేందర్, ఆర్ఐ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు అండగా నిలుస్తాం

ఎల్లారెడ్డిపేటలో అనాథ పిల్లలకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

కాన్గల్‌లో స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

తొగుట, మార్చి 19: తల్లిదండ్రుల అకాల మరణంతో అనాథలుగా మారిన తొగుట మండలం ఎల్లారెడ్డిపేటకు చెందిన కెమ్మ సారం నాగరాజు, భాగ్యలక్ష్మి పిల్లలకు అండగా నిలుస్తామని సొసైటీ చైర్మన్ హరికృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి భరోసా కల్పించారు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆదివారం భార్యాభర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. వీరి అకాల మరణంతో నలుగురు పిల్లలు మీనాక్షి(9) మహేశ్(7) లక్కి(5) శ్రవణ్ (4) అనాథలయ్యారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చిన్నారులను పరామర్శించారు. వారికి తమవంతుగా హరికృష్ణారెడ్డి రూ.10వేలు, జీడిపల్లి రాంరెడ్డి రూ.5వేలు, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి, మాజీ సర్పంచ్ పాగాల కొండల్‌రెడ్డి రూ.5వేలు, సిద్దిపేటకు చెందిన వీఎల్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత రూ.3వేలు అందించారు. పరామర్శించిన వారిలో పార్టీ గ్రామ అధ్యక్షుడు నందారం వెంకట్‌గౌడ్, కుమార్‌సేతు, ప్రభాకర్‌రెడ్డి, కిషన్,రాకేశ్, బండారు స్వామి గౌడ్ ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ..

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మండలంలోని కాన్గల్‌కు చెందిన దొమ్మాట మనోహర్ కుటుంబానికి అండగా ఉంటామని తోటి స్నేహితులు తెలిపారు. బుధవారం స్నేహితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5500 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలను ఆదుకుంటాం

ఆర్థిక సాయం అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి

కొమురవెల్లి, మార్చి 19: నిరుపేద కుటుంబాలను ఆదుకుంటామని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గురువన్నపేటకు చెందిన జిల్లా రాజయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. బుడిగె గురువయ్య గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ రమేశ్‌గౌడ్, కనకయ్య, వెంకటేశ్, రమేశ్, నవీన్, సతీశ్, సాయి, కిషన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మర్కూక్, మార్చి 19: మండలంలంలోని పాములపర్తికి చెందిన మన్నె వెంకటయ్య, జుట్టు లక్ష్మయ్య అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, మాజీ ఎంపీపీ పాండుగౌడ్ బుధవారం మృతుల కుటుంబ సభ్యులను (ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు) పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.మర్కూక్ మాజీ సర్పంచ్ భాస్కర్, పిట్ల మహేశ్, అంజి పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి అందజేత


అందె ప్రాథమిక పాఠశాలలో పుస్తకాలు, ఇతర సామగ్రి అందుకున్న విద్యార్థులు

మిరుదొడ్డి, మార్చి 19: మండలంలోని అందె ప్రాథమిక పాఠశాలలో రూమ్ టూ రీడ్ కార్యక్రమం ప్రారంభించి నేటికీ మూడేండ్లు పూర్తి చేసుకున్నది. ఈ సందర్భంగా బుధవారం 106 మంది విద్యార్థులకు కథల పుస్తకాలు, ఇతర సామగ్రితో పాటు మిగతా 1300 వందల పుస్తకాలను పాఠశాలకు రూమ్ టూ రీడ్ కో-ఆర్డినేటర్ మధు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ, రాజేశ్వర్, జాషువా, స్రవంతి, సురేఖ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

మర్కూక్, మార్చి 19: ఈనెల 21నుంచి టెన్త్ పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం లయన్ సూర్యరాజ్ చేతుల మీదుగా హాల్ టికెట్లు, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. పంపిణీకి ముందు పాఠశాల ఆవరణలో నెలకొల్పిన సరస్వతీ మాత పూజలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, రమణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో భద్రాచలం సీతారాముల తలంబ్రాలు

సీతారామచంద్రస్వామి ఆలయంలో వడ్లను తలంబ్రాలుగా మార్చుతున్న భక్తులు

మిరుదొడ్డి, మార్చి 19: శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని భద్రాచలం సీతారామ చంద్రస్వామి సన్నిధి నుంచి వచ్చిన భక్తులు బుధవారం మిరుదొడ్డి టౌన్‌లోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో వడ్లను వొలిచి తలంబ్రాలుగా మార్చారు. తలంబ్రాలను ఆలయ కమిటీ వారు, పురోహితులు ఈనెల 22న శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించే సీతారాములోరి కల్యాణ మహోత్సవానికి భద్రాద్రి రామయ్య దేవాలయానికి పంపిస్తారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుంట నారాయణ, అర్చకులు రాజగోపాలచారి, వర్ధాచార్యులు, భక్తుడు రవి పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో విద్యారంగానికి ప్రాధాన్యం


పోతిరెడ్డిపల్లిలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న పర్వతాలుయాదవ్

చేర్యాల, మార్చి 19: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో తెలంగాణలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యం లభించిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలని, తల్లిదండ్రులు, సొంత ఊరుకు పేరు తీసుకురావాలని సూచించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్వీ నిత్యం పోరాటాలు కొనసాగిస్తున్నదన్నారు.కార్యక్రమంలో నాయకులు గర్నెపల్లి చంద్రం, కొక్కండ వినోద్, పోలోజు రాజబాబు, దుబ్బాక కనకయ్య పాల్గొన్నారు.

నవాహ్నిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మధుసూదనానంద సరస్వతీస్వామి

వర్గల్, మార్చి 19: నాచగిరి లక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి నవాహ్నిక బ్రహ్మోత్సవాల అంకురార్పణ జరిగింది. శ్రీక్షేత్రం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతీస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి 10 గంటలకు లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ ఈవో విశ్వనాథశర్మ, ప్రధాన అర్చకులు కృష్ణామాచార్యులు, జగన్నాథాచార్యులు, గోపాలకృష్ణశర్మ, రామాచార్యులు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్, సిబ్బంది నరేందర్‌గౌడ్, నాచారం మాజీ ఎంపీటీసీ వెంకట్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

23న సిద్దిపేటలో జాబ్ మేళా

సిద్దిపేట, మార్చి 19 : సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ మహిళల కోసం ఈ నెల 23న సిద్దిపేట విపంచి కళా నిలయంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలోని మహిళల కోసం హైదరాబాద్ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ క్యూస్ విన్నింగ్ టుగేథర్ సౌజన్యంతో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 ఏండ్లు పైబడిన మహిళలు అర్హత టెన్త్, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. జాబ్ మేళాలో సెలక్ట్ అయిన మహిళలకు 15 రోజుల పాటు శిక్షణ ఇచ్చి జాబ్‌లోకి తీసుకుంటారని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 94417 99884/9848999990/ 99898080 22 నంబర్లలో సంప్రదించాలన్నారు

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం

చెక్కులు అందజేస్తున్న నూనె కుమార్‌యాదవ్

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 19: సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ అన్నారు. కొండపాక మండలంలోని దుద్దెడకు చెందిన పలువురు దవాఖానల్లో చికిత్స పొందారు. గుర్రాల చైతన్యకు రూ.27వేలు, ఆత్కూరి సుధాకర్‌కు రూ. 21వేలు, మారమైన వెంకటయ్యకు రూ. 18వేలు, తాళ్లపల్లి నర్సింహులుకు రూ. 27 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం బాధిత సభ్యులకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన అందజేశారు. కార్యక్రమంలో దుద్దెడ మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు భానుప్రకాశ్, శ్యామ్, కిరణ్‌కుమార్, స్వామి, యాదవ్, నర్సింగరావు, రాకేశ్‌గౌడ్, సంతోష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చొరవతోనే కూడవెల్లికి జలాలు


మాట్లాడుతున్న జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, మార్చి 19: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతోనే కూడవెల్లి వాగుకు గోదావరి జలాలు వచ్చాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. కూడవెల్లివాగులోకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని దుబ్బక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి స్పందించి నీటిని విడుదల చేయించిన భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యేకు రైతుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ కేవలం మూడేండ్లలో కాళేశ్వరం, కొండపోచమ్మ ప్రాజెక్టులను పూర్తి చేసి గోదావరి జలాలను పారించారని గుర్తుచేశారు. మల్లన్నసాగర్ నిర్మించిన తర్వాతే గోదావరి జలాలతో జీవనదిగా మారిందన్నారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, పంట రుణమాఫీ అసంపూర్తిగా అమలు చేశారని, రైతుబంధు సక్రమంగా వేయలేదని ఆరోపించారు.

కుదిరిన అవగాహన ఒప్పందం


ఒప్పంద పత్రాలను చూపుతున్న డాక్టర్ రాజిరెడ్డి

ములుగు, మార్చి 19: ఉద్యాన విశ్వవిద్యాలయం, వర్ధ బయోసైన్స్ అండ్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల మధ్య పరస్పర సహకారానికి అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ములుగులోని కొండాలక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో బుధవారం వీసీ డాక్టర్ దండా రాజిరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ఉద్యాన పంటల పరిశోధన, అభివృద్ధి, శిక్షణకు దోహదపడుతుందని వీసీ తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డీన్ రాజశేఖర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శ్రీనివాస్, వీబీటీఐపీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ జాన్‌పీటర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 19: ధూళిమిట్ట మండలంలోని కొండాపూర్ నుంచి శివాలితండా మీదుగా అక్కన్నపేట మండలం రామవరం వరకు చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ గిరిజన నాయకుడు లకావత్ వెంకటేశ్‌నాయక్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనుల కోసం రూ. 2.40కోట్లు మంజూరు చేసిందన్నారు. నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ బిల్లులు రాకపోవడంతో మట్టి రోడ్డుపై కంకర పోసి, పనులు మధ్యలోనే వదిలివేసినట్లు తెలిపారు. రెండేండ్లుగా కంకర రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

గల్వన్‌చెరువు వద్ద చిరుత సంచారం


చిరుత అడుగు జాడలను పరిశీలిస్తున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హైమద్ హుస్సేన్

రాయపోల్, మార్చి 19: మండలంలోని తిమ్మక్కపల్లికి చెందిన గల్వన్‌చెరువు వద్ద చిరుత సంచరిస్తూ రైతులకు కనిపించింది. ఓ వ్యక్తి చిరుత సంచారానికి సంబంధించిన వీడియో తీసి గ్రూపుల్లో పోస్ట్ చేశాడు. తిమ్మక్కపల్లి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హైమద్ హుస్సేన్‌ను వివరణ కోరగా తనకు సమాచారం వచ్చిందని అక్కడికి వెళ్లి పరిశీలించామని తెలిపారు. పొలాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే రెండు గ్రామాలకు చెందిన ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమించాలి


మల్లు స్వరాజ్యం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సిద్దిపేట కమాన్, మార్చి 19: మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో బుధవారం మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సీపీఎం జిల్లా నాయకులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాళ్లబండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకటమావో చొప్పరి రవికుమార్, తాడూరి రవీందర్, జాలిగపు శిరీష, నాయకులు రవీంద్రాచారి, గొర్రె శ్రీనివాస్, సాయిలు, బాలకృష్ణ, కనకయ్య, అభినవ్, మల్లేశం, కనకవ్వ, ఎల్లయ్య, రవీందర్ పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం

గజ్వేల్, మార్చి 19: స్వతంత్ర పోరాట యోధురాలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీర వనిత మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం పోరాటం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎల్లయ్య అన్నారు. బుధవారం పట్టణంలో మల్లు స్వరాజ్యం మూడో వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, అహ్మద్, శేఖర్, ప్రవీణ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సరిహద్దులు గుర్తించేందుకే నక్ష ప్రాజెక్టు

సర్వేను పరిశీలిస్తున్న మల్లికార్జున్‌గౌడ్

హుస్నాబాద్‌టౌన్, మార్చి 19: హుస్నాబాద్ పట్టణ సరిహద్దులు గుర్తించేందుకే నక్షప్రాజెక్టు కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్ తెలిపారు. నక్ష ప్రాజెక్టులో భాగంగా కేంద్రప్రభుత్వం హుస్నాబాద్ పట్టణాన్ని ఎంపికచేసింది. ఇందులో భాగంగా నక్షప్రాజెక్టుకు చెందిన సిబ్బందితో కలిసి పలు ప్రాంతాల్లో బుధవారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా నక్షప్రాజెక్టుద్వారా పట్టణానికి సంబంధించిన జియోమ్యాప్ పూర్తిగా తయారవుతుందని వివరించారు. పట్టణంలో చేపట్టే పలు మౌలిక సదుపాయాల కల్పనకు ఇది ఎంతగానో దోహదపడుతుందని, గతనెలలో హెలిక్యాప్టర్ ద్వారా సర్వే చేయడం జరిగిందన్నారు. ఈసర్వేలో నక్షప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగ ఉపకులాలకు అన్యాయం చేయొద్దు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 19: ఎస్సీ వర్గీకరణను అమలుచేసే విషయంలో మాదిగ ఉపకులాలకు అన్యాయం చేయవద్దని ఎమ్మార్పీఎస్ రాష్ట్రకార్యదర్శి ఎనగందుల లక్ష్మీనారాయణ కోరారు. హుస్నాబాద్ పట్టణంలోని గాంధీచౌరస్తాలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ఏబీసీడీలుగా చేయలేదని మూడు భాగాలుగా విభజించడం సరికాదన్నారు. 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకు దక్కుతుందన్నారు. ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2,3 ఉద్యోగాల్లో మాదిగ ఉపకులాలకు సముచితమైన స్థానం కల్పించలేదని, దీంతో మాదిగ ఉపకులాలు నష్టపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బెజ్జంకి సంపత్, వెంకటస్వామి, కనకవ్వ, హన్మవ్వ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

బెజ్జంకిలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

బెజ్జంకి, మార్చి 19: ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వర్గీకరణ సాధనలో మంద కృష్ణమాదిగ పోరాటపటిమను గుర్తు చేసుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మండలాధ్యక్షుడు పరశురాములు, భూమయ్య, రాజు, ఆనందరం, మల్లేశం, ప్రసాద్, చంద్రయ్య, పరశురాములు పాల్గొన్నారు.

కృష్ణమాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 19: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు గడిపె అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఏర్పడినట్లు తెలిపారు. వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించడం సంతోషకరమన్నారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగలతో పాటు ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ కోసం అవిశ్రాంతంగా పోరాడిన మంద కృష్ణమాదిగకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వివరించారు.

ఆంక్షలు విధిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి


పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జంగిటి శ్రీనివాస్

చిన్నకోడూర్, మార్చి 19 : తెలంగాణ రైతుల పాలిట రేవంత్‌రెడ్డి శాపంగా మారాడని, గద్దెనెక్కి అనేక ఆంక్షలు విధిస్తున్నాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జంగిటి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతులతో కలిసి మాట్లాడారు. రైతులు పండించిన పొద్దు తిరుగుడు ఎకరాకు ఆరు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించడం సరైన పద్ధతి కాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం,మాజీ మంత్రి హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో రైతులు రెడ్డి రాజిరెడ్డి, ఏదుల చంద్రారెడ్డి, రెడ్డి మహేందర్ రెడ్డి, యాట రాజేశ్, మల్లయ్య, బాలరాజ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోయినా భూములు ఇవ్వం

- గందరగోళంగా గ్రామ సభ
- ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన రైతులు


గ్రామసభలో ఆర్డీవోను నిలదీస్తున్న మహిళలు

అక్కన్నపేట, మార్చి 19: ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ తమ కుటుంబాలకు జీవనాధారమైన వ్యవసాయ భూములను ఇండస్ట్రియల్ పార్కుకు ఇవ్వమని పలువురు రైతులు స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని చౌటపల్లిలో ఇండస్ట్రియల్ పార్కుకు సంబంధించిన గ్రామసభను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సేకరణ అధికారి, హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి గ్రామ సభలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. గ్రామ సభలో భూములు కోల్పోతున్న రైతుల పేర్లు, ఇతర అంశాలను చదివి వినిపించారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. అనుమానాలు, సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే నివృత్తి చేస్తామన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం ఇస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు అన్యాయం చేయమన్నారు. ఇది తుది గ్రామ సభ కాదని, తదపరి కూడా గ్రామ సభలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఇందుకు స్థానికులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

జీవనాధారమైన భూములు ఇవ్వం

గ్రామసభలో ఆర్డీవో మాట్లాడిన తర్వాత పలువురు రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో గ్రామసభ గందరగోళంగా మారింది. ఇండస్ట్రియల్ పార్కు కోసం భూములు ఇవ్వమని అధికారుల ఎదుటే తెగేసి చెప్పారు. అధికారులు అర్ధంతరంగా నిష్క్రమించారు... అధికారులు అర్ధంతరంగా నిష్వ్రేర పోయారు. రైతుల నుంచి వ్యతిరేకత వస్తుందని, సమస్య పెద్దగా మారే అవకాశం ఉందని, ఇండస్ట్రియల్‌కు భూములు ఇవ్వమని రైతులు లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని ఆర్డీవో సూచించడంతో కొందరు రైతులు మూకుమ్మడి సంతకాలు చేసి ఇండస్ట్రియల్ పార్కుకు భూములు ఇవ్వమని లిఖిత పూర్వకంగా లేఖ రాసి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. హుస్నాబాద్ ఏసీపీ సతీశ్, తహసీల్దార్లు అనంతరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎంపీడీవోలు, భూసేకరణ డీటీ, అధికారులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదంపై హర్షం

కేక్ కట్ చేస్తున్న జాగృతి నాయకురాళ్లు

గజ్వేల్, మార్చి 19: అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై తెలంగాణ జాగృతి నాయకురాలు హర్షం వ్యక్తం చేస్తు బుధవారం పట్టణంలో కేక్‌కట్ చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదం లభించిందన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు మమతారెడ్డి పాల్గొన్నారు.

రేపు మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

గజ్వేల్, మార్చి 19: ప్రభుత్వం మహిళా డిగ్రీకళాశాలలో ఈ నెల 21వతేదీన ఉదయం 10గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అనితాఅబ్రహం తెలిపారు. డిగ్రీ, పీజీ పూర్తి చేసిన నిరుద్యోగ అభ్యర్థులు జాబ్‌మేళాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 14 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈమేళాలో పాల్గొంటారన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులకు హాల్‌టికెట్లు అందజేసిన ఉపాధ్యాయులు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 19 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ధూళిమిట్ట హైస్కూల్ హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి కోరారు. బుధవారం పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా రాయాలన్నారు. విద్యార్థులు అధిక మార్కులు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేత్రవైద్య శిబిరం సక్సెస్

కోహెడ, మార్చి 19: మండలంలోని కూరెల్లలో బుధవారం జిల్లా కేంద్రానికి చెందిన సురభి మెడికల్ కళాశాల యాజమాన్యం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసింది. శిబిరంలో వైద్యులు 250 మంది రోగులకు చికిత్స నిర్వహించారు. ఆపరేషన్లు అవసరమైన వారిని గురువారం ఉచితంగా బస్సులో దవాఖానకు తీసుకొని వెళ్తామన్నారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంపై మాజీ సర్పంచ్ రమేశ్, ఎంపీటీసీ కుమారస్వామి, దవాఖాన మేనేజ్‌మెంట్ వెంకటేశ్వర్‌రావు, వీఆర్వో పరశురాములకు కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగుల జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక

సిద్దిపేట టౌన్, మార్చి 19: దివ్యాంగుల జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సంపత్, గౌరవ అధ్యక్షుడిగా శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దుర్గయ్య, ఉపాధ్యక్షులుగా అశోక్, సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా అంజయ్య, సహాయ కార్యదర్శులుగా వీరేశ్, మల్లేశం, కోశాధికారిగా బాబు, సలహాదారుడిగా శ్రీశైలం, సభ్యులుగా సురేశ్, కనకరాజు, మల్లేశం, నర్సింహులు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా సరిత, ప్రధాన కార్యదర్శిగా బాలమణి, దేవలక్ష్మి, సోషల్ మీడియా కన్వీనర్‌గా నరేశ్, కో కన్వీనర్‌గా రాజు, కార్యదర్శిగా నారాయణ ఎన్నికయ్యారు.

గేట్ ఫలితాల్లో శ్రవణ్‌రెడ్డికి 807 ర్యాంక్



చిన్నకోడూరు, మార్చి 19: మండలంలోని మాచాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రావణ్ రెడ్డి గేట్ ఫలితాల్లో ఆలిండియా 807 ర్యాంక్ సాధించాడు. గ్రామానికి చెందిన సింగిరెడ్డి ఆదిరెడ్డి కుమారుడు శ్రవణ్‌రెడ్డి కష్టపడి చదివి గేట్ ఫలితాల్లో ఆలిండియా ర్యాంకు సాధించడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

PUBLIC NOTICE

The public in general are here by informed that Smt. Kakkalla Komuravva Wife of Narayana, Resident of Banjerupally (V) has approached my client bank i.e., Telangana Grameena Bank, Siddipet Branch for sanction and release of housing loan and offered her property of under construction building bearing D. No. 11-2-44/2 area measuring 175-50 Sq. Ya. (after deduction of Road affected area of 22-50 Sq. Ya. out of total area measuring 198-00 Sq.Ya.) situated at Bharathnagar, Siddipet and the same is bounded by East : House of others, West : 15 Feet Road, North : Open place of Smt. Daram Indira Devi and South: House of Sri. Narayana, having acquired the same vide Registered Sale Deed bearing D.No.65 of 2009 before the SRO, Siddipet and further informed that the Original Link Document Nos. 1220 of 1981 and 1950 of 1990 of SRO Siddipet were lost. Hence, the general public are informed to submit objections if any with in (7) days of this publication to me, for mortgaging the above property in favour of my client bank. If no objections are received with in (7) days, my client-bank proceed further. Thereafter no objections will be considered.

Sd/- K. SAI NARAYANA
ADVOCATE
H. No. 4-3-8, Patelpura Street,
SIDDIPET. Cell: 9848319114